క్లుప్తంగా

## ఆలయ హుండీ లెక్కింపు



ఆలయహుండీలు లెక్కిస్తున్న గ్రామస్తులు

**వలిగొండ :** మండలంలోని నాగారంలో గల శ్రీ బట్టి మైసమ్మ తల్లి ఆలయ హుండీలను ఆదివారం లెక్కించారు. ఏడాదికి గానూ రూ.1,16,600 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలిద నాగేశ్వర్, శ్రీనివాస్, గోళ్ల భిక్షపతి, పోలు నాగయ్య, వంగాల బిక్షపతి, బర్ల సత్తయ్య, కొాపెల్లి విజయ్ కుమార్, ఎల్లంకి స్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**భువనగిరి రూరల్ :** మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో ఆదివారం ఆర్‌సీపీ యూత్, సంధ్యా డెంటల్ క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్పంగ చందు, కర్తాల శ్రీనివాస్, ఎడల పెంటయ్య, కొండోజు జంగాచారి, శ్రీనివాస చారి, భువనగిరి ఉపెందర్, సాయి, శ్రీశైలం, ఉగ్గి దుర్గప్రసాద్, సిరికొండ తేజ, ఉదయ్ పాల్గొన్నారు.

## దేవేంద్రాచారికి నివాళి

**మోత్కూరు :** స్వర్ణకారుల సంఘం మోత్కూరు మండల మాజీ అధ్యక్షులు మోత్కూరు దేవేంద్రాచారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు ఆదివారం స్థానిక ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంతాప సభలో దేవేంద్రచారి చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగారం అంజయ్య, గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్లు వి.ఎం.కృష్ణారెడ్డి, గజ్జెల వెంకట్‌రెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, తిరుమల్‌రెడ్డి, యాదాద్రి, నల్లగొండ జిల్లాల స్వర్ణకారుల సంఘం నాయకులు శ్రీరామోజు మధుసూదనాచారి, సజ్జనం మనోహర్, పేలపూడి మధు, ఉయ్యాల అంజయ్య పాల్గొన్నారు.

## పలువురికి పరామర్శ

**భువనగిరి రూరల్ :** మండలంలోని వీరవెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ రేగు జంగులు, చిన్నం నాగేందర్‌లు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. అదే విధంగా ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సైరెడ్డి మోహన్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ పాశం శివానంద్, ఎల్లంల జంగయ్య యాదవ్, నాతెం కష్ణ గౌడ్, చిక్కుల వెంకటేశం, పాక వెంకటేశ్ యాదవ్, శోకం కష్ణమూర్తి, కంచి మహేష్, శోకం రాజశేఖర్, రేగు శ్రీశైలం, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

**రాజాపేట :** మండలంలోని చల్లూరులో శ్రీ శివశంకర పార్వతీ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివరాత్ర సందర్భంగా మూడురోజుల పాటు కల్యాణోత్సవం, రథోత్సవం, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి, బింగి కరుణాకర్, గంగు రాజిరెడ్డి, బత్తిని సత్యనారాయణ, బిల్ల లా య్యా, ధర్మ తిరుపతిరెడ్డి, గంగు బుచ్చిరెడ్డి, ఘనపురం శ్రీకాంత్, తుమ్మేటి ఉపేందర్, మధు, లక్ష్మణ్, ప్రభాకర్, స్వామి, వంశి, పవన్, ఆలయ అర్చకులు భద్రప్ప పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు

**భువనగిరి రూరల్ :** మండలంలోని బండసోమారం గ్రామంలోని శివాలయంలో ఆ దివారం శివస్వాములు ప్రత్యేక పూజలు చేశా రు. మాజీ సర్పంచ్ కాటిక జంగయ్య రూ.5116 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్పంగ ఐలయ్య, శంకర్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న నాయకులు

# పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి



యాదగిరిగుట్ట : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న విప్ బీర్ల ఐలయ్య



అడ్డగూడూరు: పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

**యాదగిరిగుట్ట:** పుట్టిన చిన్నారి నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి నెల జీతాన్ని అందజేస్తానని ప్రకటించారు. యాదగిరిపల్లి 3వ వార్డులో ఉన్న మసీదులో ఉర్దు పాఠశాల స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మెడికల్ ఆఫీసర్ పావని, సీహెచ్‌ఓ వెంకటయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. ఆదివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** మండలవ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారిణి యామిని స్మృతి, ఎంపీపీ నరాల నిర్మల జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీడీఓ అనురాధ, ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో వేయించడంతో పోలియో వ్యాధిని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు లక్ష్మి, అనిత, నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలంలోని వలిగొండ, వర్కటపల్లి, వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్ కుమార్, ఉదయ్ కుమార్, అనుషా, స్వామి, సూపర్‌వైజర్లు సువర్ణ కుమారి, సత్యవతి, సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

### పోలియో నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**చౌటుప్పల్ :** పోలియో నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్‌కల్యాణ్ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, మల్కాపురంలో ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రత్యేకాధికారి ముత్యాల నాగరాజు, వైద్య సిబ్బంది సత్యనారాయణ, శశికళ, ఝాన్సి, సౌజన్య, పారిజాత, ఉమారాణి, శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్: పల్స్ పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇమ్యునైజేషన్ అధికారి వంశీకృష్ణ



చౌటుప్పల్ : పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



భువనగిరి రూరల్ : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

**తుర్కపల్లి:** నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరూ పోలియో వ్యాధిబారిన పడరని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసాలమర్రి గ్రామంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పెద్దతండ ఎంపీటీసీ మోహన్‌బాబ నాయక్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ అమలబాలక్రిష్ణ, జ్యోతిభాస్కర్‌నాయక్, అంగన్‌వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైద్యాదికారి డాక్టర్ విలియం కేరి పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** ఐదేళ్ల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలో 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 3277 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్యారారంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల కేంద్రంలో ఎంపీటీసీ ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి హైమావతి, సిబ్బంది రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట :** పోలియోరహిత సమాజానికి కృషి చేయాలని ఎంపీపీ బాలమని, మండల వైద్యాధికారి డాక్టర్ సుప్రియ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మోటకొండూర్:** పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వంశీ కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పల్స్ పోలియో కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కష్ణారెడ్డి, ధన మ్మ, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీన్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, ఇటికాల చిరంజీవి, గూడెపు పాండు, సాగర్, మల్లేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

**రామన్నపేట :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ పున్న లక్ష్మీ అన్నారు. ఆదివారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో పోలియోచుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు వనం హర్షినీ గాదె పారిజాత, గోగు పద్మ, దోమల సతీష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ మండల వైద్యాధికారి అశ్వినికుమార్, పీహెచ్ఎన్ అండాలు, సూపర్‌వైజర్లు చంద్రకళ, వాణిశ్రీ, మంజుల సాదియా, రత్న తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ

**భూదాన్‌పోచంపల్లి :** 0–5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. దంతూర్‌లో ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్ చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీవాణి, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ పోతారెడ్డి, సూపర్‌వైజర్ రాజేశ్వరీ, భేగ్, లక్ష్మణ్‌బాబు, గోపాల్ పాల్గొన్నారు.

**మోత్కూరు :** మోత్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేశ్వరం హేమంత్‌కుమార్ మాట్లాడుతూ 1765 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సహకరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. దత్తప్పగూడెంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి ప్రారంభించారు.



మోత్కూరు : పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



భూదాన్‌పోచంపల్లి : పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్



రామన్నపేట: పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ పున్న లక్ష్మి



ఆత్మకూరు(ఎం) : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

## నేడు ఎమ్మెల్యే రాక

**తుర్కపల్లి :** మండలంలోని వేల్పుపల్లి, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, కోనాపూర్, వీరారెడ్డిపల్లి, గంధమల్ల, దయ్యంబండ, మంచిరోని మామిళ్ల గ్రామాల్లో సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



వలిగొండ : సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


**వలిగొండ :** గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మండలంలోని టేకులసోమారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేగురి భిక్షపతి, ప్రభాకర్, వంశీ, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల మహోత్సవం

**భువనగిరి రూరల్ :** మండలంలోని పెంచికల్‌పహడ్, రామకృష్ణాపురం గ్రామాల్లో ఆదివారం దుర్గమ్మ, మైసమ్మ బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్యలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు పడాల శ్రీనివాస్, ఫిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మాజి సింగిల్‌విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీలు పాశం శివానంద్, సామల వెంకటేశం, బొక్క కొండల్‌రెడ్డి, కంచి లలిత, ర్యాకల శ్రీనివాస్, జనగాం పాండు, చిన్నం పాండు, నాతెం కృష్ణ, చిక్కుల వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఆరె ప్రశాంత్, అయిలయ్య, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## విరగబూసిన మోదుగు పూలు

**రామన్నపేట :** మండలంలో మోదుగు చెట్లు విగరబూసి బాటసారుల మదిని దోచేస్తున్నాయి. వేసవి సీజన్ వచ్చిందంటే చాలు అన్ని చెట్ల ఆకులు రాల్చి చిగురులతో ఆకుట్టుకోగా రామన్నపేట మండలం బోగారం శివారు రోడ్డు వెంట మోదుగ చెట్లు విరగబూసి కనువిందు చేస్తున్నాయి.



# అర్హులందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భువనగిరిటౌన్ :** ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్‌కాలనీలో ఆదివారం గృహలక్ష్మి, మహాలక్ష్మి లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లులు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే ఆరు గ్యారంటీలపై సంతకం పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిధిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. నల్లగొండ లేదా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి రాహుల్‌గాంధీ ఎంపీగా పోటీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరినట్లు పేర్కొన్నారు. రెండు ఎంపీ స్థానాల నుంచి ఎక్కడి నుంచి పోటీ చేసినా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. భువనగిరి నుంచి బరిలోకి దిగితే అదృష్టంగా భావించి దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**భూదాన్‌పోచంపల్లి :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన అబ్బసాని వెంకటయ్యకు మంజూరైన రూ. 1.75 లక్షల ఎల్‌ఓసీని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంటి లింగస్వామియాదవ్, ఉపునూతుల శ్రీశైలం, సాయి, కొండమోని కృష్ణ, అబ్బసాని రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**చౌటుప్పల్ :** తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్ నేతలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్, రాష్ట్ర చేనేత నాయకుడు పిల్లలమర్రి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర కేంద్ర మంత్రులను కలిశారని ఆరోపించారు. గతంలో ఏనాడు తెలంగాణ ప్రజలకు ప్రయోజనం కలిగించే ప్రాజెక్టులపై కేంద్రాన్ని సంప్రదించలేదని తెలిపారు. సీఎం రేవంత్ రె డ్డి చేనేత రంగం అభివృద్ధికి దోహదం చేసే ఐఐహెచ్‌టీ(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్) ప్రాజెక్టును మంజూరు చేయించారన్నారు. సమావేశంలో జిల్లా ఆర్టీఏ బోర్డు మాజీ మెంబర్ తడక చంద్రకిరణ్, నాయకులు గోశిక రవీందర్, గుర్రం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిల్లలమర్రి శ్రీనివాస్

## గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇవ్వాలి

**మోత్కూరు :** గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ అన్నారు. ఆదివారం మోత్కూరు సుందరయ్య కాలనీలో మహిళలతో కలిసి ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వాలు సైతం గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ అంటూ మహిళా లోకాన్ని మోసం చేశాయన్నారు. ప్రభుత్వ గ్యాస్ కంపెనీలతో మాట్లాడి నేరుగా రూ.500కే సిలిండర్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాతాలు సరిగా లేకపోవడం, డబ్బులు పడక పోవడం లాంటి గత అనుభవాల దృష్ట్యా బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులను ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వ హామీలో భాగంగా మహిళలకు రూ.2500లు ప్రతి నెల అందించే ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మి, తీగల సావిత్రి, అక్షంతల మల్లమ్మ, జటంగి సత్తమ్మ, జటంగి మమత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**వలిగొండ :** మండలంలోని నెమలికాల్వలో ఇటీవల రామకృష్ణ అనారోగ్యానికి గురై మృతిచెందాడు. ఆదివారం ఆయనతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ. 21,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగు కొమురయ్య, వంగాల ఆంజనేయులు, మహ్మద్ సయ్యద్, పోలెపాక జానకి రాములు, రాపోలు శ్రీనివాస్, కంకల శ్రీనివాస్,వినోద్, గోపి పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి



ఇంద్రపాలనగరంలో జీరో బిల్లు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**రామన్నపేట :** గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గర్దాసు సురేష్ అన్నారు. ఆదివారం ఇంద్రపాలనగరంలో విద్యుత్ వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లును అందజేశారు. జాబితాలో పేరురాని వారు ఆధార్, రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లులను ప్రజాపాలన పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి, గర్దాసు రాఘవులు, సింగనబోయిన మధు, మచ్చేందర్, సందీప్ పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ

**భువనగిరిటౌన్ :** పట్టణ కేంద్రంలో శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఆదివారం యోగా, ప్రాణాయామం, ధ్యానం, సుదర్శన క్రియలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ ఉప్పల రవి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుండాల : సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**గుండాల :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011–12 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రకళ, ఉపేందర్‌రెడ్డి, పరమేష్, విష్ణు, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, నరేందర్, ఎండీ షర్ఫొద్దిన్, అయిలయ్య, రమేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండలంలోని చందేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010–11 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు కై రంకొండ శ్రీనివాస్, ఎడ్ల ప్రదీప్, బద్దం సంజీవరెడ్డి, విద్యార్థులు మజ్జిగ రాజు, వడ్ల రవి, చిర్ర మహేష్, మంతపురి ఉమారాణి, వాకిటి నవనీత పాల్గొన్నారు.



మోటకొండూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**రామన్నపేట :** యువత క్రీడల్లో రాణించాలని తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల నరేందర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ బ్యాడ్మింటన్ కోర్టును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచబోయిన వెంకటేష్ ఫ్లడ్‌లైట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దాత ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఆవనగంటి నాగేష్, మిర్యాల నాగార్జున, ఇడెం శ్రీనివాస్, గంట కర్ణాకర్‌రెడ్డి, పాశం సతీష్‌రెడ్డి, ఎడ్ల రాంచంద్రారెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి, మడూరి చంద్రశేఖర్‌రావు, ప్రభాకర్ క్రీడాకారులు తాటిపాముల కిరణ్, పిట్ట రాజిరెడ్డి, కిషోర్‌వర్మ, రాజేంద్రవర్మ పలువురు నాయకులు పాల్గొన్నారు.



రామన్నపేట : వెల్లంకిలో బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభిస్తున్న ఎడ్ల మహేందర్‌రెడ్డి